ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 123 మంగళవారం 6-05-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 7 వెల : 5 రూ/..

# పారాహుషార్

**పౌరుల భద్రత సన్నద్ధతపై**

**రేపు మాక్ డ్రిల్స్ నిర్వహించాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు**

**న్యూఢిల్లీ, మే 5: పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. పౌరుల భద్రత సన్నద్ధతపై బుధవారం మాక్ డ్రిల్స్ నిర్వహించాలని కేంద్ర హెూం శాఖ.. రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. డ్రిల్స్‌లో భాగంగా చేపట్టాల్సిన చర్యలను వివరించింది.**



**న్యూఢిల్లీ, మే 5:** పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. పౌరుల భద్రత సన్నద్ధతపై బుధవారం మాక్ డ్రిల్స్ నిర్వహించాలని కేంద్ర హెూం శాఖ.. రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. డ్రిల్స్‌లో భాగంగా చేపట్టాల్సిన చర్యలను వివరించింది. వైమానిక దాడులు జరిగినప్పుడు అప్రమత్తం చేసే సైరన్లు మోగగానే ప్రజలు ఏం చేయాలన్నది ఈ డ్రిల్‌లో వివరిస్తారు. శత్రుదేశం దాడి చేసినపుడు తమను తాము ఎలా రక్షించుకోవాలో సామాన్య పౌరులకు, ప్రత్యేకంగా విద్యార్థులకు ఇందులో చెబుతారు. ఆకాశ మార్గాన విదేశీ నిఘాను తప్పించుకోవడానికి హఠాత్తుగా లైట్లు ఆపేసినా, తగ్గించినా.. భయపడకుండా, కంగారు పడకుండా తమ పని తాము చేసుకోవడం నేర్పిస్తారు. రక్షణపరంగా ముఖ్యమైన పరిశ్రమలను, భవనాలను శత్రు దేశాలు గుర్తుపట్టకుండా మాయోపాయాలు చేయడం ఇందులో భాగమే. దాడి జరిగినపుడు కంగారు లేకుండా జనాన్ని తప్పించడంపై రిహార్సల్స్ చేస్తారు. కాగా.. పహల్గాం ఉగ్రదాడిపై దర్యాప్తులో రష్యా, చైనా జోక్యం కోరుతున్న పాకిస్థాన్‌కు.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ షాక్ ఇచ్చారు! ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అన్నివిధాలా అండగా ఉంటామని భారత ప్రధాని మోదీకి ఆయన హామీ ఇచ్చారు. భారత విదేశాంగ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ 'ఎక్స్' వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. సోమవారం మోదీకి ఫోన్ చేసి మాట్లాడిన పుతిన్.. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారని, ఈ దాడిలో అమాయకుల ప్రాణాలు పోవడం పట్ల ఆవేదన వెలిబుచ్చారని పేర్కొన్నారు. ఈ దాడుల వెనుక సూత్రధారులను ఎట్టిపరిస్థితుల్లోనూ చట్టం ముందు నిలబెట్టాలని పుతిన్ అభిప్రాయపడినట్టు ఆయన తెలిపారు. మరోవైపు.. వార్షిక ద్వైపాక్షిక భేటీ నిమిత్తం భారత్‌కు రావాలని మోదీ ఆహ్వానించగా, పుతిన్ అందుకు అంగీకరించారని క్రెమ్లిన్ వర్గాలు తెలిపాయి. అయితే, చైనా మాత్రం తాను ఎప్పటిలా పాక్‌పక్షమేనని మరోసారి నిరూపించుకుంది. దక్షిణాసియాలో శాంతి, సుస్థిరతలను కాపాడేందుకు తాము ఎప్పుడూ పాక్‌కు మద్దతు ఇస్తామని ఇస్లామాబాద్‌లో చైనా రాయబారి జియాంగ్ జైడాంగ్ తెలిపారు. సోమవారం ఆయన పాక్ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీతో భేటీ అయ్యారు. మరోవైపు.. రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ ప్రధాని నరేంద్ర మోదీని సోమవారం కలిసి మాట్లాడారు.

## అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ అన్నదాతల అవస్థలపై లేదు..

### హరీశ్‌రావు



**సిద్దిపేట మే 5 :** సీఎం రేవంత్ రెడ్డికి అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ అన్నదాతల అవస్థల మీద లేదని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాతలకు కన్నీళ్లు పెట్టిస్తున్నదని అన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం నిరాశలోకి నెడుతున్నారని మండిపడ్డారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను పరామర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సరైన కరెంటు ఇవ్వక నీళ్లు ఇవ్వక పంటలు ఎండ కొట్టిందని.. రైతులను అన్ని రకాలుగా తిప్పలు పెడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వలేదు.. నాణ్యమైన కరెంటు ఇవ్వలేదు.. నీళ్లు ఇవ్వలేదు.. పండిన పంటను కూడా కొనడం లేదు అని విమర్శించారు. రుణమాఫీ జరిగిన రైతులు వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం రుణమాఫీ కాని వారి వివరాలతో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. 25 శాతం మందికి రుణమాఫీ చేసి పూర్తి రుణమాఫీ జరిగిందని ప్రచారం చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. మరికొన్ని చోట్ల దొంగల బెడద కూడా రైతన్నకు నిద్ర లేకుండా చేస్తున్నదని హరీశ్‌రావు అన్నారు. ఇంటిని వదిలి, రోజుల తరబడి రైతులు వరి కుప్పలపై టార్పాలిన్ కవర్లు కప్పి అక్కడే కాపలా కాస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు.

## మోదీతో రాహుల్ భేటీ

**సైన్యం సన్నద్ధతపై ప్రస్తావన**

**సీబీఐ చీఫ్ ఎంపికపై చర్చలు**



**న్యూఢిల్లీ, మే 5:** ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. సౌత్ బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. పహల్గాం దుర్ఘటన అనంతరం తలెత్తిన పరిస్థితులు, సైన్యం సన్నద్ధతపై రాహుల్‌తో అభిప్రాయాలు పంచుకున్నట్టు తెలిసింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. నిజానికి ఈ సమావేశం సీబీఐ తదుపరి చీఫ్ ఎంపిక కోసం జరిగింది. సీబీఐ చీఫ్‌ను ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాన న్యాయమూర్తులతో కూడిన కమిటీ ఎంపిక చేయాల్సి ఉంది. దాంతో రాహుల్‌తో పాటు సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా ప్రధాని కార్యాలయానికి వచ్చారు.

# ఉన్న ఆదాయానికి మించి ఉద్యోగులకు పైసా ఇవ్వలేను

**రూ.18,500 కోట్లలోనే జీతాలూ, బాకీలు, సంక్షేమమూ!**

**మీ సమరం 98 శాతం ఉన్న ప్రజల మీదా?**

**మీ జీతాలు, పెన్షన్లు ఇచ్చే వారి పట్ల బాధ్యత లేదా?**

**ఉద్యోగులను ఉద్దేశించి సీఎం రేవంత్ వ్యాఖ్యలు**



**హైదరాబాద్, మే 5:** ఉద్యోగ సంఘాలు సమరం చేస్తామని ప్రకటించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరిపై, ఎందుకు సమరం చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టే బాధ్యత ఉద్యోగులకు లేదా? అని ప్రశ్నించారు. ఆర్థిక పరిస్థితి కుదురుకుంటున్న తరుణంలో కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుందని హెచ్చరించారు. తనను నిలువునా కోసినా వస్తున్న ఆదాయానికి మించి తానేమీ చేయలేనని స్పష్టం చేశారు. ప్రభుత్వం అంటే తాము మాత్రమే కాదని, ఉద్యోగులు కూడా అందులో భాగమేనని చెప్పారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబర్చిన పోలీస్ సిబ్బందికి అవార్డులు అందించే కార్యక్రమం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు మొత్తం కలిస్తే కేవలం 2 శాతం మాత్రమే ఉన్నారని చెప్పారు. రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి బాధ్యత ఈ రెండు శాతం మంది మీద ఉందన్నారు. ఉద్యోగ సంఘాలు ప్రకటించిన సమరం 98% ఉన్న రాష్ట్ర ప్రజలపైనా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పదేళ్లల్లో ప్రభుత్వ ఉద్యోగి ఏనాడే 1న వేతనం తీసుకోలేదని రేవంత్ ప్రస్తావించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1.58 లక్షల కోట్లు అప్పు తెచ్చిందని, గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకు రూ. 1.52 లక్షల కోట్లు కట్టామని వివరించారు. తెచ్చిన అప్పులోంచి ఒక్క రూపాయి కూడా ప్రజా సంక్షేమానికి గానీ, ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలకు గానీ వాడలేదని చెప్పారు. గత ప్రభుత్వం తెచ్చిన అప్పులకు సంబంధించి నెలకు రూ. 7 వేల కోట్లు అసలు, మిత్తి చెల్లిస్తున్నామని వివరించారు. ఉద్యోగుల పదవీ కాలం 58 ఏళ్లనుంచి మూడేళ్లు పెంచిపోయారని, రిటైర్మెంట్ బకాయిలు రూ.8,500 కోట్లు పెడింగ్ పెట్టి వెళ్లారని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పదహారు నెలల్లో రూ.30 వేల కోట్లు రైతుల ఖాతాలకు బదిలీ చేసిందని తెలిపారు. గత ప్రభుత్వం ఉచిత విద్యుత్ బకాయిలు వేల కోట్లు బాకీ పెట్టిందని చెప్పారు.

## భూమి కోసం, భుక్తి కోసం పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది..

**కొమురం భీం, మే 5 :** తెలంగాణలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పర్యటిస్తున్నారు కొమురం భీం జిల్లా లోని కాగజ్‌నగర్ లో రూ. 3,694 కోట్లతో ఐదు జాతీయ రహదారులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్ , కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క , ఎంపీలు , ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.


**చీకటి ఉండే చోట వెలుగులు నింపాలి...**

చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమ్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ-మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టవిటీ మరింత పెరగనుందని, భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపూర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. జగిత్యాల- కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు.



## భారత్‌కు సహకారం అందిస్తాం : రష్యా అధ్యక్షుడు

**న్యూఢిల్లీ, మే 5 :**
ఉగ్రమూకలను పెంచిపోషిస్తూ పాక్ చేస్తున్న నీచపు పనులను మన ప్రధాని మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్ కు సవివరంగా వివరించారు. ఇటీవల జరిగిన పహల్గాం దురాగతానికి సంబంధించి కీలకమైన విషయాల్ని పుతిన్ కు మోదీ తెలియజేసినట్టు సమాచారం. ఉగ్రవాదులకు పాక్ ప్రభుత్వం, పాక్ సైన్యం అందిస్తున్న సహకారం గురించి, దానివల్ల ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న అనర్థాల గురించి కూడా పుతిన్ కు ప్రధాని మోదీ వివరించారు. ప్రధాని మోదీతో ఇవాళ రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్లో సంభాషించారు. ఈ సందర్భంలో ప్రధాని మాటలతో పూర్తిగా ఏకీభవించిన పుతిన్, ఉగ్రవాద నిర్మూలనలో భారత్ కు అన్నివిధాల సహాయకారిగా ఉంటామని, చారిత్రకమైన ఇరుదేశాల సంబంధ బాంధ్యవ్యాలు ఎప్పుడూ కొనసాగుతాయని కూడా పుతిన్ భారత్ కు హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న 26 మందిని బలిగొన్న ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన పుతిన్, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు. దాడికి కారణమైన వారిని, వారి మద్దతుదారులను కూడా చట్టం ముందు నిలబెట్టాలని పుతిన్ నొక్కిచెప్పారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. 'అధ్యక్షుడు పుతిన్ భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఫోన్ చేసి భారతదేశంలోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. అమాయకుల ప్రాణనష్టం పట్ల ఆయన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశానికి పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ దారుణ దాడికి పాల్పడిన వారిని, వారి మద్దతుదారులను చట్టం ముందు నిలబెట్టాలని ఆయన నొక్కి చెప్పారు" అని MEA ప్రతినిధి రణధీర్ జైస్వాల్ (గతంలో ట్విట్టర్)లో ఒక పోస్ట్‌లో తెలిపారు.



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభలో నిర్వహించాలి

## సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్



**బచ్చన్నపేట మే 5 తొలి సమయం న్యూస్**

బచ్చన్నపేట మండల కేంద్రంలో సోమవారం రోజున సిపిఎం కార్యాలయంలో రావుల రవీందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ గారు మాట్లాడుతూ గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక చేసి రాజకీయాలకు అతీతంగా ఇల్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇల్లు వందల సంఖ్యలో దరఖాస్తులు వస్తే కేవలం పదుల సంఖ్యలో మంజూరు ఇవ్వడం సరికాదని అన్నారు గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ లలో వారికి నచ్చిన వారికే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తూ గ్రామాలలో అర్హులైన వారికి ఇవ్వకపోవడం సరైన పద్ధతి కాదని అన్నారు అంతేకాకుండా ఇండ్ల నిర్మాణంలో అనేక కొర్రీలు పెడుతున్నారని కొర్రీలు పెట్టడం సబబు కాదని 60 గజాల్లోనే ఇల్లు కట్టుకోవాలని ఇంతకుముందు బేస్ మెట్లు కానీ పిల్లర్లు గాని పోసిన వారికి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులు కారని చెప్పడం సరికాదని ఇచ్చే ఐదు లక్షల రూపాయలు పేదలకు ఇవ్వకుండా ఇలా కఠిన నిబంధనలు అమలు చేయడం ఎంతవరకు సమంజసమని పేదలు గుడిసెలు పెంకుటిన్లు రేకుల ఇండ్లు ఉన్నవారు ఎలాంటి స్థలాలు జాగలు భూములు లేనివారు వితంతువులకు వికలాంగులకుప్రాధాన్యత ఇవ్వాలని పార్టీలకతీతంగా ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికే కమిటీల సభ్యులు ఇష్టారాజ్యం అన్న ఆరోపణలు వస్తున్నాయని అన్నారు ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు ఇంజ ఎల్లయ్య నాయకులు రామగళ్ళ అశోక్ కంత్రి ఐలయ్య గంధ మల్ల మనోహర్ గుండా రవి కొమ్ము శిరీష తదితరులు పాల్గొన్నారు

# ప్రాజెక్ట్ ప్రాన్ పబ్లిక్ రీడ్రెస్సల్ అసోసియేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఉచిత వైద్య సేవలు

**తొలి సమయం వరంగల్ మే 5**

ప్రాజెక్ట్ ప్రాన్ పబ్లిక్ రిడ్రెస్సల్ అసోసియేటెడ్ నెట్వర్క్ ద్వారా ఉచిత వైద్య సేవలు మరియు చట్టపరమైన అవగాహన శిబిరాలు మరియు వర్కనెట్‌వర్క్ చక్రవర్తి హాస్పిటల్ హన్మకోండ సహకారంతో జికె నామ్ ఎడ్యుకేషనల్ అండ్ ఛారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుప్రియా రత్న కుమార్ గౌడిపేరు, లండన్, MRC మరియు USA లోని న్యూజెర్సీ నుండి గౌరవ డాక్టరేట్ అందుకుంది, NGO 13 రాష్ట్రాల్లో %చీవష ణవశ్రీ‌ష్ట్రఱ% లోని ప్రధాన కార్యాలయంతో వివిధ ప్రాజెక్టులతో పనిచేస్తోంది, Regd.No. 725, మరియు తెలంగాణలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సహకారం ద్వారా ఈ ప్రాజెక్టును నిర్వహిస్తోంది
ఈ ప్రాజెక్ట్ సమాజంలో సామాజిక వ్యతిరేక కార్యకలాపాలను నిర్మూలించడానికి మరియు వైద్య సేవల ద్వారా ప్రజలకు మద్దతు ఇవ్వడానికి సహాయపడుతుంది.

**ఆరోగ్య కార్డుతో లభించే సేవలు:**

ఉచిత OPD కన్సల్టేషన్లు, డయాగ్నస్టిక్ పరీక్షలపై డిస్కౌంట్లు 50%,చికిత్స ఖర్చులపై రాయితీలు 50%, ఉచిత ఆరోగ్య శిబిరాలు మరియు అవగాహన కార్యక్రమాల్లో ప్రాధాన్యత అత్యవసర వైద్య సహాయానికి మార్గనిర్దేశం డాక్టర్ తారున్ కుమార్ రెడ్డి (క్రిటికల్ కేర్), Dr.a.v.mohan రెడ్డి (MS జనరల్ సర్జన్)డాక్టర్ ఎ. చంద్రికా రెడ్డి (ఎంఎస్ జనరల్ సర్జన్), డాక్టర్ రామకృష్ణ (ఎండి జనరల్ మెడిసిన్), డాక్టర్ పాద్మాజా (క్రిటికల్ కేర్)

**అర్హత:**

1. వికలాంగులు 2. అనాథలు 3. అన్ని బిపిఎల్ హెూల్డర్లు 4. ఒంటరి మహిళలు 5. డెస్టిట్యూట్స్6. తక్కువ ఆదాయ కుటుంబాలు7. క్రమమైన ఆరోగ్య సంరక్షణకు నోచుకోలేని వ్యక్తులుగుర్తింపు మరియు ఆదాయ పత్రాలు (అవసరమైతే)ఎలా దరఖాస్తు చేయాలి:మే 15th – ఆగస్టు 15, 2025 మధ్య అన్ని మండలాలలో పంచాయతీ కార్యాలయం మా నమోదు కేంద్రాన్ని సందర్శించండి.తద్వారా అవసరమైన పత్రాలు (గుర్తింపు కార్డు, ఆదాయ ధ్రువీకరణ మొదలైనవి) తీసుకురావాలి.మా లక్ష్యం:ఆర్థిక సమస్యల కారణంగా ఎవ్వరూ మౌలిక ఆరోగ్య సేవలకు, మరియు చట్టపరమైన సేవలు దూరంగా ఉండకూడదు అనే నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. మనమంతా కలిసి ఆరోగ్యవంతమైన,




చట్టపరమైన సమానత్వమున్న సమాజాన్ని నిర్మించుకుందాం. మరిన్ని వివరాల కోసం:సంప్రదించండి: 7207024416 /9581226703,yîTsTTýÙ: gktrustnaam@gmail.comyîuÙ™dÕ{Ù: %www.gktrustnaam.org

# తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ బృందం ఆకస్మిక దాడులు




**తొలి సమయం వరంగల్ మే 5**

హనుమకొండ జిల్లాలో పలు రెస్టారెంట్లుమరియు స్వీట్స్ తయారీ కేంద్రాలపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ బృందం ఆకస్మిక దాడులుతెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి ,స్వాతి, శ్రీషికలతో కూడిన బృందం హనుమకొండ పట్టణంలో గల ఫుడ్ ఆన్ ఫైర్, ల్యాండ్ మార్క రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ రెస్టారెంట్ల నందు వంట గది పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం, మురికితో దుర్వాసన కలిగిన రిఫ్రిజిరేటర్ లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయకపోవడమ్, మరియు సుమారు 45వేల రూపాయల విలువ కలిగిన 32 కిలోల నిలువ చేసిన కుళ్ళిన మాంసపు ఉత్పత్తులను, హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్ కాలం చెల్లిన ఐస్ క్రీములు, పాల ప్యాకెట్లు, మసాలాపొడులు,లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన కార్న్,కొబ్బరి పొడి మరియు ఇతర ఆహార ముడి సరుకులు మరియు, ఫంగస్ తో కూడుకున్న కాలీఫ్లవర్,క్యాబేజీ వంటి కూరగాయలను, గుర్తించడం, బిర్యానీ మరియు ఇతర ప్రాసెస్డ్ ఫుడ్స్ తయారీలో మోతాదును మించి హానికర రసాయనాలతో కూడిన రంగులను వాడటం,హెూటల్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ, అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి ఎఫ్ ఎస్ ఎస్ 2006, చట్టాన్నిఉల్లం ఘించినందుకు నోటీసులు జారీ చేయడం జరిగింది మరియు అనుమానిక శాంపిలను సేకరించి హైదరాబాద్లో గల ల్యాబ్ పంపడం నివేదిక ఆధారంగా కల్తీ అనే నిర్ధారణ అయితే వారిపై చట్టరీత్య చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు మరియు ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఆహారాన్ని తయారుచేసి, నిలువ చేసి,రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు స్వచ్ఛమైన శుచి, శుభ్రత గల ఆహార పదార్థాలను మరియు ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని, సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులను taskforce టీం హెడ్ V. Jyothirmai సూచించారు.
ఈ నిబంధనలు పాటించని యెడల చట్ట ప్రకారం శిక్షకు గురి కాబడతారని హెచ్చరించడం జరిగింది.ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక

# సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కడియం కావ్య

## కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది

**తొలి సమయం వరంగల్ మే 5**

పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్ లో స్థానిక శాసనసభ్యులు యశస్విని రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారుముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎలాంటి పదవులైన ముందుగా పార్టీ కోసం పనిచేసిన వారికే దక్కుతాయని అన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అత్యధిక అప్పులు చేశారన్నారు. అయినప్పటికీ ఆ అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని ఎంపీ తెలియజేసారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేసిన అప్పుల కుప్పకి రాష్ట్రనికి ఇప్పుడు ఎక్కడా అప్పు పుట్టడం లేదన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీకి ఉన్న బలం అవినీతి సొమ్ము ఒక్కటే అని ఆ బలంతోనే సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ బీజేపీ అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీ ఆర్ ఎస్ పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. వరంగల్ జిల్లాలో దాదాపు 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఎన్నో సమస్యలను రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఇప్పుడు పరిష్కరించుకుంటున్నామని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. మామునూరు ఎయిర్ పోర్టు, కోచ్ ఫ్యాక్టరీ, టెక్స్ టైల్ పార్క్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే సాధ్యమైందని ఎంపీ స్పష్టం చేశారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, రైతులకు 2 లక్షల దాకా రుణమాఫీ వంటి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త ఒక్కొ సైనికుడిలా పని చేయాలని అన్నారు. పాలకుర్తి శాసన సభ్యురాలు నాకు అత్యంత ఆత్మీయురాలని ఎంపీ అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. వారికి మరింత బలం చేకూర్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వం అమలు




చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, భరత్ చంద్రారెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, జనగామ జిల్లా అబ్జర్వర్లు అద్దంకి దయాకర్ రావు, బక్కిని లింగం యాదవ్, మహబూబాబాద్ జిల్లా అబ్జర్వర్లు నాగేశ్వరరావు, రవళి రెడ్డి, వరంగల్ జిల్లా అబ్జర్వర్లు అమిర్ అలీ ఖాన్, రవిచంద్ర గారు తదితరులు పాల్గొన్నారు.

# పానుగోటి హాస్పిటల్‌లో ఆకస్మిక తనిఖీ

## లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైన కాలజిస్టులు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలి

## రుసుముల పట్టికను ఏర్పాటు చెయ్యాలి - జిల్లా వైద్యఅధికారి బి,రవి రాథోడ్



**మహబూబాబాద్, మే.5**

సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని పానుగోటి హాస్పిటల్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భం గా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించు సేవలకు సంభంధించిన రుసుముల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీకి సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని, బయో మెడికల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు ఇచ్చే సర్టిఫికేట్ లను విధిగా తీసుకోవాలని పేరుకొన్నారు, స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్ట్ లు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ , అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా ఆదేశించారు, ఫామ్ -F ఏరోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం-F లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య' ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.
ఈ తనికీ లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సి సి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పేద రైతుకు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట మే 5 తొలి సమయం న్యూస్**

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన కూరాం వెంకటయ్య రైతు యొక్క ఆవును పిచ్చి కుక్కలు దాడి చేసి చంపాయి అన్న విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ వెంటనే స్పందించి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి ఆర్థిక సాయం గా 5000 ఐదు వేల రూపాయలు అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసాను ఇచ్చారు ఈ కార్యక్రమంలో కోపురపు సిద్ధారెడ్డి యాట రామచంద్రయ్య ప్రభాకర్ కురాం బాలయ్య పట్నంశెట్టి భద్రయ్య తేలు కిష్టయ్య యాట మహేందర్ యాట శ్రీనివాస్ చెక్క కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ కరీమాబాద్ రోడ్డులోని శాంతి నగర్‌లో తాగునీటి చలివేంద్రం ప్రారంభోత్సవం

**తొలి సమయం వరంగల్ మే 5**




వరంగల్. ముహమ్మద్ షకీల్ అహ్మద్, ముహమ్మద్ మఖ్దూమ్ అహ్మద్, మరియు ముహమ్మద్ నిసార్ అహ్మద్ పర్యవేక్షణలో చలివేంద్రం ప్రారంభోత్సవం జరిగింది. ఇందులో స్థానిక కార్పొరేటర్ మిష్కమాల అరుణ సుదాకర్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముహమ్మద్ మఖ్దూమ్ అహ్మద్ మరియు అతని సోదరులు తమ తండ్రి దివంగత ముహమ్మద్ జమిల్ అహ్మద్ మానవాళికి చేసిన ఉత్తమ సేవకు గుర్తుగా ఈ సౌకర్యాన్ని ప్రారంభించారని అన్నారు. వేసవిలో తీవ్రమైన వేడిలో, ఒక వ్యక్తికి దాహం వేస్తుంది. ఈ సందర్భంగా, మతం మరియు జాతీయతతో సంబంధం లేకుండా, దేవుని సృష్టికి సేవ చేయాలనే ఆసక్తి ఉన్న వ్యక్తులు వివిధ ప్రదేశాలు, మార్కెట్లు మరియు కూడళ్లలో నీటి సరఫరాను నిర్వహించాలి.ఈ అభ్యాసాన్ని ప్రోత్సహించాలి మరియు ప్రజలు అలా చేయమని ప్రోత్సహించాలి మరియు ఇది గొప్ప ప్రతిఫలాలను కలిగి ఉంటుంది. ఈ సందర్భంగా మహ్మద్ అబ్దుల్ జబ్బార్, కె.సార్ అధర్, కోడం శివ కృష్ణ, పూజారి సంపత్, పట్ట వీర స్వామి, పట్టా రవీందర్, పి.నరేంద్ర, పి.జగదీష్ వర్, లాల్ మహమ్మద్, తాజముల్ హుస్సేన్, ఎ.శ్రీధర్, శ్రీమన్ నరైన తదితరులు ఉన్నారు.

# విద్యాశాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతులు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య

**తొలి సమయం తొర్రూరు మే 5**



ప్రభుత్వ ఆదేశాల మేరకు తొర్రూరు మండలంలోని హై స్కూల్ చర్లపాలెం హై స్కూల్ మాటేడు హై స్కూల్ అమ్మపురం హై స్కూల్ మరియు హరిపిరాల హైస్కూల్లో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతులు 06-05- 2025 నుండి 20-05- 2025 వరకు 15 రోజులు ఉదయం 8 గంటల నుండి పదిన్నర వరకు నిర్వహించబడును ఇందులో సమ్మర్ క్యాంపు కింద ఇండోర్ గేమ్స్ ఆటలు మరియు పాటలు స్పోకెన్ ఇంగ్లీష్ బేసిక్ మ్యాథమెటిక్స్ స్కిల్స్ డ్రాయింగ్స్కిల్స్ క్రాఫ్ట్ కమ్యూనికేషన్స్ స్కిల్స్ డాన్స్ వాలీబాల్ షటిల్ సూచించబడిన కార్యక్రమాలతో పాటు ఇతర కొత్త కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుంది కావున ఐదవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరనైనది ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా ప్రధాన ఉపాధ్యాయులను సమావేశంలో ఎంఈఓ కోరారు

# ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నీ మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జారె

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 5హైదరాబాద్:-**



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని వారి ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి అశ్వారావుపేట నియోజకవర్గంలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు మంజూరు కాబడిన పోడుభూములను సస్యశ్యామలం చేయాలనే దృఢ సంకల్పముతో 100% సబ్సిడీతో సోలార్వి ద్యుత్ బోర్లు మోటార్లు ఇస్తున్న తరుణంలో చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన శాసనసభ్యులుజారె ఆదినారాయణ అదేవిధంగా అశ్వారావుపేట మండలం ఆకుపాకలో 225/33KV మంజూరు చేసినందుకు ధన్యవాదములు తెలుపుతూ ములకలపల్లి మండలం కమలాపురంలో 225/33KV లు శాంక్షన్ కొరకు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో కావడిగుండ్ల అశ్వారావుపేట అచ్యుతాపురం తిరుమలకుంట పార్కలగండి గ్రామాలలో నూతనంగా మంజురైన విద్యుత్ సబ్ స్టేషన్ల శంకుస్థాపనలకు పైలట్ ప్రాజెక్ట్ బెండాలపాడు గ్రామంలో బోర్ల ప్రారంభోత్సవాలకు విచ్చేయాలని ఇన్విటేషన్ అందజేశారు..

# తెలంగాణలో కొత్తగా గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే ఈ ప్రాంతాల మధ్యే, భూముల ధరలకు రెక్కలు

## భద్రాద్రి రామయ్య చెంతకు 8 లైన్ హైవే రోడ్స్




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 5**

తెలంగాణ వాసులకు గుడ్‌న్యూస్. రాష్ట్రంలో కొత్తగా గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం ఏర్పాట్లు చేపట్టనున్నారు. తల్లాడ నుండి భద్రాచలం వరకు గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మించనుండగా.. అందుకు సంబంధించిన నిర్మాణ పనులు వేగంగా సాగుతాయి అని కేంద్ర మంత్రి అన్నారు. ఈ ప్రాజెక్టుకు.. ప్రభుత్వం రూ.2,606 కోట్లు కేటాయించగా.. భూసేకరణ, రోడ్స్ కి ఇరువైపులా వున్నా గృహ సముదాయలు, భవనములు, షాప్స్ ని హైవే నియమాలు ప్రకారం తొలిగింపు కి సంబందించిన సర్వే రిపోర్ట్స్ ని త్వరగా ప్రభుత్వం కి అందచేయాలి అని అధికారులు కు ఆదేశాలు ఇవ్వనైనది. రెండు సంవత్సరాలలో రహదారి నిర్మాణం పూర్తి చేస్తామని గుత్తేదారులు తెలిపారు. ఈ రహదారి ఖమ్మం జిల్లా తల్లాడ నుండి భద్రాద్రి జిల్లా భద్రాచలం మీదుగా, ములుగు, భూపాలపల్లి, జిల్లాలను కలుపుకొని వెళ్తుంది
.

# స్కావెంజర్స్ కు గత అక్టోబర్ నుండి వేతనాలు రాలేదు అంటూ ఇబ్బందులు పడుతున్నారు

## ప్రజా వినతులను వెంటనే పరిష్కరించాలి - (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి



**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రెల్ 05**
సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణీ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ )కె. వీరబ్రహ్మాచారీ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా స్కావెంజర్ల సంఘం వారు గత సంవత్సరం నుండి ప్రభుత్వ పాటశాలల్లో మూత్రశాలలు, పరిశుభ్రత, చెట్ల పెంపకం లాంటి పనులు చేయుటకు ఇందిరమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ఎంపిక చేయటం జరిగిందని గత అక్టోబర్ నుండి ఇప్పటి వరకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే వేతనాలు అందించాలని కోరారు. గార్ల మండలం చిన్నబంజర గ్రామానికి చెందిన తేజావత్ సక్రు నా జాబ్ కార్డు ద్వారా ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ పనికు ఆహార పథకం ద్వారా నాకు ఉపాధి హామీ పనులను కల్పించాలని కోరారు. పెద్దవంగర గ్రామానికి చెందిన ప్రజలు మండలంలో ఏర్పాటు చేసిన ఒకే ఒక్క మీ సేవ కేంద్రం ద్వారా ధరఖాస్తు చేసుకొనుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండలంలో ఎక్కువ జనాభా ఉండడం వలన ప్రతి సారీ తొర్రూరు మండలానికి వెళ్ళడం జరుగుతుందని, దయచేసి అదనపు మీ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. బయ్యారం మండలం గౌరారం గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు తమకు దళిత బంధు సాంక్షన్ అవటం వలన పౌల్ట్రీ ఫారం నిర్మాణాలు పూర్తి చేశామని, దళిత బంధు పథకం ద్వారా మిగిలిన డబ్బులు సాంక్షన్ చేయుటకు పలుమార్లు కార్పోరేషన్ వారికి విన్నవించుకున్నామని దయచేసి దళిత బందు ద్వారా మిగతా డబ్బులను త్వరగా సాంక్షన్ చేయగలరని కోరారు. ఈ విధంగా వివిధ శాఖలకు సంబందించి వెన్యు(31),హౌసింగ్(8),పంచాయతీ (5) ఇతర శాఖలు(30) సంబంధిత అధికారులకు పరిష్కారం కొరకు తగు ఆదేశాలు చేశారు. ఈ ప్రజావాణీ లో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి , డి.ఆర్.డి.ఎ మధుసూధనరాజు, సి.పి.ఓ సుబ్బారావు, డి సి ఓ వెంకటేశ్వర్లు, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశీరాం,బి.సి డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ, డి.పి.ఓ హరిప్రసాద్, డి.డబ్లు.ఒ ధనమ్మ, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, ఆర్ అండ్ బి ఈ ఈ భీమ్లా నాయక్, ఎంప్లాయిమెంట్ అధికారి రజిత,ఎల్.డి.ఎం ఆర్.సత్యనారాయణ మూర్తి, పెన్షన్ అధికారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తకు అండగా ఎంపీ వద్దిరాజు నిమ్స్ లో

## చెంగలి,నరసింహారావుకుఎంపీ వద్దిరాజుచొరవతోఆపరేషన్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 5**
జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త, దళిత నాయకుడు చెంగలి నరసింహారావు గత కొంతకాలంగా మెదడులో కణితి తో బాధపడుచు ఉండడంతో. ఈ విషయమై నర్సింహారావు కుటుంబ సభ్యులు, స్థానిక బి ఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ ,రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దృష్టికి తీసుకెళ్లగా. ఆయన తక్షణమే స్పందించి నిమ్స్ డైరెక్టర్ బీరప్ప తో మాట్లాడి తక్షణ వైద్యం అందించాల్సిందిగా కోరారు. ఆయన సూచన వెంటనే మేరకు ఆపరేషన్ నిర్వహించి కనితిని తొలగించారు. ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స పొందుతున్న నరసింహారావును సోమవారం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. వెంట ఉన్న నరసింహారావు సతీమణి నాగమణి, కుమార్తె నాగ శైలు లను ధైర్యంగా ఉండాలని బోధిస్తున్న వారిని ఓదార్చారు. మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని డాక్టర్లకు సూచించారు. సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా అయ్యేంతవరకు అవసరమైన సహకారం అందిస్తానని రవిచంద్ర తెలిపారు. ఆయన వెంట సీనియర్ హైకోర్టు అడ్వకేట్ ఉప రఘు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు,బి.ఆర్.ఎస్ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు లాకావత్ గిరిబాబు, సీనియర్ జర్నలిస్ట్ బాపట్ల మురళి ఉన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలి

## కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలకు ముందుకు రావాలి - ఎన్ కౌంటర్లే చేస్తాం అనడం హేయమైన చర్య




**తొలి సమయం వరంగల్ మే 5**
బీజేపీ ప్రభుత్వం శత్రు దేశంపై కాకుండా స్వంత ప్రజలపైనే దాడి చేస్తుందిరాష్ట్రంలోనే అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మరియు ఎల్ఓసీలను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయం లో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 7మండలాలకు సంబందించిన 111మంది లబ్ధిదారులకు 38లక్షల 22వేల 500 రూపాయల విలుగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ది పొందాలి అనుకునే వారు నేరుగా తనను కానీ, తన కార్యాల యంలో గాని సంప్రదించాలని నియోజకవర్గ ప్రజలకు సూచించారు. ఇందులో ఎలాంటి రాజకీయాలకు, అవినీతికి ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడానికి, అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి శక్తి వంచన లేకుండా పని చేస్తున్నాని తెలిపారు. నియోజకవర్గానికి 3వేల 500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వాటికీ సంబందించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుందని అన్నారు. మన నియోజకవర్గానికి అదనంగా మరో 1500ఇల్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరడంతో అందుకు సీఎం గారు స్పష్టమైన హామీ ఇచ్చారని మొత్తం 5వేల ఇందిరమ్మ ఇల్లు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని 600అడుగులకు మించకుండా కట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. 10ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రచారం చేసుకొని లక్ష ఇల్లు కూడా కట్టలేదని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు లేకుండా పెద్ద ఎత్తున సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వేలేరు మండలం పిచరలో 132/33 కేవి సబ్ స్టేషన్ ను 24కోట్లతో నిర్మాణం అవుతుందని మరో మూడు నెలలో అందుబాటు లోకి వస్తుందని తెలిపారు. దింతో పాటు ధర్మసాగర్ మండలం రాయగూడెం, రఘునాథపల్లి మండలం కుర్చపల్లి, జఫర్ గడ్ మండలం సాగరం, చిల్పూర్ మండలం కొండాపూర్, చిల్పూర్ మండలం లింగంపల్లి 33/11కేవి సబ్ స్టేషన్లను నిర్మిస్తున్నట్లు మొత్తం దాదాపు 35కోట్లతో నియోజకవర్గంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు రాకుండా పనులు చేపట్టినట్లు వివరించారు. అలాగే సీఆర్ఆర్ గ్రాంట్ కింద 14కోట్లతో నియోజకవర్గంలో సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం చేపట్టినట్లు ఇవి జూన్ లోపు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం సేకరణలో సన్నాలకు 500బోనస్ అందిస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల మన్ననలు పొందుతున్న పథకం సన్న బియ్యం పంపిణీ పథకమని కొనియాడారు. పేద ప్రజల కడుపు నింపుతూ, సంతృప్తి నిచ్చే పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని రకాల ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా పేద ప్రజల సంక్షేమంలో వెనక్కి తగ్గకుండా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని,మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి పట్టువిడుపులు ఉండాలని సూచించారు. కేవలం ఎన్ కౌంటర్లతోనే సమస్యలు పరిష్కారం కావని అన్నారు. బీజేపీ ప్రభుత్వం శత్రు దేశంతో కాకుండా స్వంత ప్రజలపైనే దాడులు చేయడం హేయమైనగా అభివర్ణించారు. ప్రపంచ సుందరి పోటీల ద్వారా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరి పోటీలకు అవసరమైన వసతులు మాత్రమే కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్‌ఫోర్స్ ఎస్సై ప్రవీణ్‌కు మరో అత్యున్నత పురస్కారం

## సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ

## పోలీస్ రియల్ హీరోస్ అవార్డు అందుకున్న ఎస్సై



**తొలిసమయం, కొత్తగూడెం మే 05 :**
కొత్తగూడెం టాస్క్‌ఫోర్స్ – సీసీఎస్ ఎస్సై గా విధులు నిర్వర్తిస్తున్న జలకం ప్రవీణ్ సోమవారం హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్ పురస్కారం అందుకున్నారు. ప్రజల కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టి 24 గంటలు కష్టపడుతున్న పోలీసుల సేవలను గుర్తించి వారికి జీ తెలుగు న్యూస్ ఈ అవార్డులను అందిస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి విశేష సేవలు అందించిన పోలీసులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రవీణ్ కుమార్ ను అభినందించారు. ఎస్సై ప్రవీణ్ మాట్లాడుతూ ఈ పురస్కారం మరింత బాధ్యతను పెంచిందని, విధి నిర్వహణలో తనకు సహకరించిన జిల్లా అధికారులు, సహచర బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో పాటు స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ రవిగుప్తా, డీజీపీ డాక్టర్ జితేందర్, హైదరాబాద్ నగర కొత్వాల్ సీవీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# చెక్కు బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

**తొలిసమయం, ఇల్లందు.మే, 05.**
కొత్తగూడెం: బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, ఇతరులు వేసిన చెక్కు బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ వచ్చే నెల 9 నుండి 14 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కొత్తగూడెం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ఈనెల 5 నుండి 19 వరకు ముందస్తు లోక్ అదాలత్ ను జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహిస్తామన్నారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతు ప్రత్యేక లోక్ అదాలత్ లలో ఇరువర్గాలు కానీ కేసులలో ఉన్న ఏ ఒక్క వ్యక్తి గానీ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించి మేము కేసు రాజీ పరుచుకుంటామని తెలిపితే న్యాయ సేవా అధికార సంస్థ వారు అందుకు సంబంధించిన కేసు వివరాలు తెలుసుకొంటారన్నారు. వారి కేసు ఏ కోర్టులో ఉన్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు తెప్పించుకొని ఆ కేసులలో ఉన్న ఇరవర్గాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకి పిలిపించి ఇరువర్గాల సమక్షంలో గానీ వారి న్యాయవాదుల సమక్షంలో గానీ లేదా మధ్యవర్తిత్వం నిర్వహించి వారికి ఆమోదయోగ్యమైన పరిష్కారము కనుగొనేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఇరువురి సమక్షంలో రాజీ వివరాలను రాతపూర్వకంగా రాసి ఇరు వర్గాలకి అవార్డు రూపంలో కేసు పూర్తయినట్టుగా అవార్డు కాపీని తక్షణమే అందజేసేందుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. పై ప్రత్యేక లోక్ అదాలతులలో ఎవరైనా కక్షిదారులు డబ్బులు పూర్తిగా చెల్లించటానికి సిద్ధంగా లేకపోయినట్లయితే కేసు వేసిన వ్యక్తిని ఒప్పించి కొన్ని వాయిదాలలో చెక్ అమౌంట్ చెల్లించేలా



జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మధ్యవర్తులు కృషి చేస్తారన్నారు. కావున చెక్కు బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్ లన్ని పైన సూచించిన తేదీలలో సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు విజ్ఞప్తి చేశారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్




**బచ్చన్నపేట మే 5 తొలి సమయం న్యూస్**
బచ్చన్నపేట మండలంలోని పోలీస్ వారు పెట్రోలింగ్ చేస్తుండగా సదాశివపేట వాగు నుండి ఇసుక తీసుకొని వస్తుండగా పట్టుకున్న ఎస్ఐ ఎస్.కె హమీద్ తెలిపిన వివరాల ప్రకారం బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన దాచేపల్లి మల్లేశం తండ్రి శంకరయ్య వయసు 43 ట్రాక్టర్ ద్వారా ఇసుక తీసుకొస్తుండగా ఎలాంటి అనుమతి పత్రాలు చూపించక పోవడంతో కేసు నమోదు చేశామని తెలియజేశారు మండలంలో సరైన అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై ఎస్.కె హమీద్ తెలియజేశారు

## అదనపు పీసీసీఎఫ్ గా బాధ్యతలు స్వీకరించిన సువర్ణకి, అటవీ, పర్యావరణ శాఖ తరపున మంత్రి కొండా సురేఖ ప్రత్యేక అభినందనలు

**తొలి సమయం వరంగల్ మే 5**



తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ప్రధాన సంరక్షణాధికారి(అదనపు బాధ్యతలు)గా డాక్టర్ సీ సువర్ణ నియామకమై, బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈరోజు జూబ్లీహిల్స్ లోని అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. 1991 ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన సువర్ణ ఉమ్మడి ఏపీతో పాటు తెలంగాణలో వివిధ హోదాల్లో పని చేసి అదనపు పీసీసీఎఫ్ గా బాధ్యతలు స్వీకరించిన సువర్ణకి, అటవీ, పర్యావరణ శాఖ తరపున మంత్రి కొండా సురేఖ ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అడవుల సంరక్షణకు ప్రాధాన్యత సంబంధించిన అంశాలపై కీలకంగా దృష్టి సారించి ముందుకు వెళ్ళాలని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ సూచించారు.

## భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా




**తొలి సమయం వరంగల్ మే 5**

వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి, సోమవారం మండలంలోని బండవుతాపూర్, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు తో కలసి పాల్గొన్నజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.భూ భారతి రెవెన్యూ సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన నుండి దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద.ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న డిఆర్ ఓ విజయలక్ష్మి,రెవిన్యూ అధికారులు,తదితరులు.

## ప్రజావాణి వినతులను పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**తొలి సమయం వరంగల్ మే 5**



హనుమకొండ: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి నిర్వహించారు .ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను వినతులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను పెండింగ్ లో లేకుండా పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 143 వినతులను అందజేసినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కాజీపేట్ ఆటో యూనియన్ కొత్త కమిటీకు శుభాకాంక్షలు

**తొలి సమయం వరంగల్ మే 5**



ఈరోజు 47 డివిజన్ బాపూజీ నగర్ చౌరస్తాలో ట్రైసిటీ ఆటో యూనియన్ అడ్డా దగ్గర అధ్యక్షుడు గడప శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్త కమిటీలు వేసుకున్నారు అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకుడు కాజీపేట ట్రైసిటీ ఆటో యూనియన్ అధ్యక్షుడు మైసరపు సిరిల్ లారెన్స్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కొత్త ఎన్నుకోబడ్డ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు చెబుతూ మొన్న జరిగిన కాజీపేటకార్మికుల సభ విజయవంతం చేసినందుకు మన పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి తరపున అన్ని కార్మిక సంఘాలకు ధన్యవాదాలు తెలుపుచున్నాను మరియు కార్మికులు ఎంత ఐక్యమత్యంతో ఉండాలని సిరిల్ లారెన్స్ ఆటో కార్మికులకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రై సిటి ఆటో యూనియన్ ముఖ్య సలహాదారుడు సిలువేరు విజయభాస్కర్ ట్రైసిటీ ఆటో యూనియన్అధ్యక్షుడు గడప శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి నర్మెట మధుకర్ కోశాధికారి జేరిపోతుల వెంకటేశ్వర్లు బండి చందర్ ఎర్ర రాజేష్ లడ్డు రాజు గొడుగు కేశవులు పైడన్న సారయ్య పప్పుల గోవర్ధన్ ఎండి అజీమ్ పరమేష్ శంకర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారీ స్థాయిలో గంజాయి పట్టుకున్న ఇల్లందు పోలీసులు



తొలిసమయం, ఇల్లందు.మే, 05.

ఒరిస్సా నుంచి అక్రమంగా ఇల్లందు నుంచి జహీరాబాద్ కు ఒక ఆటోలో తరలిస్తున్న రూ. 55 లక్షల విలువైన 111 కేజీల గంజాయిని... ఇల్లందు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు డిఎస్పి చంద్రబాను తెలిపారు. ఎవరికి అనుమానం రాని తీరుతో ప్యాసింజర్ ఆటోని ఎంపిక చేసుకున్న స్మగ్లర్లు సీటు కింద గంజాయిని ఏర్పాటు చేసుకొని తరలిస్తూ తరలింపును పర్యవేక్షించేలా ఓ ద్విచక్ర వాహనాన్ని సైతం ఏర్పాటు చేసుకున్న తీరును పోలీసులు గుర్తించి ద్విచక్ర వాహనాన్ని సైతం స్వాధీనం చేసుకున్నారు విశ్వసనీయ సమాచారంతో ఎస్సై శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో పట్టుకున్న ఈ ఘటనలో సభావత్ వెంకన్న, మూడు శ్రీను అనే ఇద్దరిని అదుపులో తీసుకోగా మరో ముగ్గురు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఒరిస్సా నుంచి మహారాష్ట్ర వరకు చేరాల్సిన గంజాయిని భద్రాచలం, కొత్తగూడెం, ఇల్లందు మీదుగా జహీరాబాద్ వరకు మొదటగా తరలించేందుకు యత్నిస్తున్నట్టు పోలీసుల విచారణలో తేలిందన్నారు.

## గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న జూదం స్థావరంపై సి ఐ పోలీసుల ఆకస్మిక దాడి

**తొలిసమయం, ఇల్లందు.మే, 05.**



ఇల్లందు మండలంలో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న జూదం స్థావరాలపై పోలీసులు కొంత కాలంగా ఆరా తీస్తుండగా... ఇల్లందు మండల శివారు పెంకు ఫ్యాక్టరీలో గుట్టుగా సాగుతున్న జూదం సావరం పై విశ్వసనీయ సమాచారంతో సీఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసుల ఆకస్మిక దాడి చేశారు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా...**

ఇల్లందు మండలం కట్టుగూడెంలోని పెంకు ఫ్యాక్టరీలో (పేకాట) జూదం స్థావరంపై విశ్వసనీయ సమాచారంతో ఇల్లందు సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసుల దాడి చేశారు. దాడిలో జూదం ఆడుతున్న ఇల్లందు పట్టణ, మండలానికి చెందిన వారితో పాటు మహబూబాబాద్, బయ్యారం, నర్సంపేట ప్రాంతాలకు చెందిన 9 మందిని అదుపులోకి తీసుకోగా మరో నిందితుడు పరారు అయ్యాడు.వీధి వద్ద నుంచి రూ.46,310 నగదు ఎనిమిది సెల్ ఫోన్లు, ఒక కారు, ఒక బైక్ సీజ్ చేసినట్టు సీఐ సత్యనారాయణ తెలిపారు.

## రామచంద్రనాయక్ జన్మదిన వేడుకలు

### సంపేట సురేష్ గౌడ్

**తొలి సమయం దంతాలపల్లి మే 5**



దంతాలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యుడు డాక్టర్ రామచంద్రనాయక్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సంపెట్ట సురేష్ గౌడ్ ఎమ్మెల్యే పైగల అభిమానంతో చిత్రపటాన్ని చేయించి వారికి బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము, ఏఎం సి వైస్ చైర్మన్ దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్, దుండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ముప్పారం గ్రామంలో రైతు సదస్సు

**తొలి సమయం దంతాలపల్లి మే 5**



దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూభారతి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ దారుణకలు శాసనసభ్యుడు డాక్టర్ రామచంద్రనాయక్ పాల్గొన్నారు. ఆయన వెంట జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు బిఎల్ఏలు కార్యకర్తలు ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఈ పాఠశాల లో చదివిన పూర్వ విద్యార్థులు కృషి చేయాలని కోరారు




**తొలి సమయం వరంగల్ మే 5**

సమాజాభివృద్ధి కార్యక్రమంలో వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని హైదరాబాద్ లోని నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కృష్ణదేవరాయలు కోరారు . విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలను నెమరువేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేమని అన్నారు. హన్మకొండలోని భీమారంలో ఉన్న వి.ఆర్ కన్వెన్షన్ లో సోమవారం నాడు జరిగిన ధర్మసాగర్ మండలంలోని పెద్ద పెండ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 1974 -75 సంవత్సరం ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.నల్సార్ విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కృష్ణదేవరాయలు పెద్ద పెండ్యాల జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థి కావడం తో పాటుగా సమావేశానికి హాజరు కావడం ఈ సమ్మేళనానికి శోభనిచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఈ పాఠశాల లో చదివిన పూర్వ విద్యార్థులు కృషి చేయాలని కోరారు. 60 ఏళ్ల పిదప విశ్రాంతి తీసుకోకుండా సమాజాభివృద్ధి లో భాగస్వామి కావాలని ఆయన కోరారు. పెద్ద పెండ్యాల జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థి యైన తాను ఈ సమ్మేళనంలో పాల్గొనడం ఆనందంగా ఉందని ఆయన అన్నారుపూర్వ విద్యార్థులంతా తమ వయసుని పక్కన పెట్టి ఈ కార్యక్రమం లో పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పెద్ద పెండ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1974-75 సంవత్సరపు ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థులైన ప్రముఖ వ్యాపార వేత్త మామిడాల సురేందర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఉపేందర్,1974-75 సంవత్సర విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సోమిడి కాజీపేట గవర్నమెంట్ హై స్కూల్ మార్కుల ప్రభంజనం

**తొలి సమయం వరంగల్ మే 5**




2024-25 విద్య సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో భాగంగా కాజీపేట మండల టాపర్లుగా 600 /539 మార్కులు సాధించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల సోమిడీకి చెందిన మెరుగు మానసలి నిలిచారు అదే విధంగా 508 గుమ్ముల మణిదీప్,జక్కుల అజయ్ 481, మెరుగు సుశాంత్ 457 మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె. శోభ మేడం, మరియు స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ 62 డివిజన్ కార్పొరేటర్ కాజీపేట హనుమకొండ జిల్లా ఉపాధ్యాయ బృందం పి.సదానందం, మోహమ్మద్. హుస్సేన్, కె.సోమయ్య ఎం.గణపతి సి హెచ్.శ్రీలత ఎ.హరీష్, ఏస్.పున్నం చందర్,మెరుగు రాజయ్య పిఎస్సీ డైరెక్టర్,జక్కుల రాజు, విద్యార్థులను.ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి అభినందించారు, ప్రతి విద్యార్థి వీరిని స్ఫూర్తిగా తీసుకొని వీరి కంటే అధికంగా మార్పులు సంపాదించే విధంగా కృషి చేయాలని, కోరుకుంటూ జక్కుల రవీందర్ యాదవ్ కోరారు.

## ఇల్లందులో నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభం

### ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జర్నలిస్టులకు పిలుపు.



**తొలిసమయం, ఇల్లందు.మే, 05.**

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి గా పనిచేయాలి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జర్నలిస్టులకు పిలుపు ఇల్లందులో నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభం ఇల్లందు ...సమస్య పరిష్కారానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి పని పని చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. సోమవారం ఇల్లందు పట్టణంలోని నడిబొడ్డున బుగ్గ వాగు సెంటర్ సమీపంలో ఇల్లందు ప్రజా ప్రశ్నించే గొంతుక" ప్రెస్ క్లబ్" ను ఈరోజు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకాంగ్రెస్ ఆధ్వ ర్యంలో ఏర్పడ్డ ప్రజా ప్రభు త్వంలో జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఫలాలు తప కుండా అందుతాయని అన్నారు.నిజా న్ని నిర్భయంగా వెలికి తీసే జర్న లిస్టులకు ఎప్పుడు తమ మద్దతు ఉంటుందని ఆయన అన్నారు.ప్రజల సమస్య లు పరిష్కారం కి మంచి వేదికను ఏర్పాటు చేయడం శుభ సూచికం అన్నారుఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, గౌరవ అధ్యక్షుడు పసుమర్తి లక్ష్మణరావు ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి ఉపాధ్యక్షుడు నటరాజ్ కోశాధికారి కాపు సురేష్ బాబు ప్రచార కార్యదర్శి సలీం కార్యదర్శి లు జహారాభి ,రాజశేఖర్ . ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## ప్రజలకి, విప్లవ ఉద్యమంకి తీరని లోటు

**తొలిసమయం, ఇల్లందు.మే, 05.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం మాణిక్యారం పంచాయితీ కి చెందిన న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు, ఏఐకేఎంఎస్ నాయకుడు కా!అల్లి కనకయ్య గారు మరియు అతని భార్య అల్లి రాజమ్మ గారు హైదరాబాద్ లోని అల్వాల్ లో గుర్తు తెలియని దుండగులు హత్య చేసి, ఇంట్లో ఉన్న బంగారం దోచుకొని పోయినారు. హైదరాబాద్ లో పోస్ట్ మార్టన్ అనంతరం తన సొంత గ్రామ%శీ% ఇల్లందు మండలం,మాణిక్యారం కి చేరుకుంది. అమరుడు కా!అల్లి కనకయ్య - రాజమ్మ గార్ల మృత దేహం పై సిపిఐ(ఏం ఎల్ )న్యూడెమోక్రసీ మాణిక్యారం గ్రామ కమిటి ఆధ్వర్యంలో ఎర్ర జెండా కప్పి, పూల తో ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం సి పి ఐ (ఏం వ్) న్యూడెమోక్రసీ ఇల్లందు మండల నాయకులు, మాణిక్యారం సర్పంచ్ మోకాళ్ళ క్రిష్ణ అధ్యక్షతన సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమం ని ఉద్దేశించి ఇల్లందు డివిజన్ కార్యదర్శి, కా!తుపాకుల నాగేశ్వరావు, జిల్లా నాయకులు యాకన్నా, మాజీ ఏమ్ పి పి ఎదలపల్లి సత్యం, మండల కార్యదర్శి కా!పొడుగు నరసింహారావు లు మాట్లాడుతూకా!అల్లి కనకయ్య - రాజమ్మ లు హైదరాబాద్ లో అల్వాల్ లో దారుణంగా హత్య గావించడం బాధాకరం అని, అల్లి కనకయ్య గారు న్యూడెమోక్రసీ లో చాలా క్రియ శీలంగా పని చేసిన కార్యకర్త అని, మాణిక్యార%శీ% లో అతని ఇల్లు పార్టీ కార్యాలయం గా కేంద్రంగా పని చేశామని, 1997-1999 సంవత్సర%శీ% లో మాపియా నాయకుడు శంకర్ దాడులని తిప్పి కొట్టడం లో అగ్ర బాగానా ఉన్నాడని, అజ్ఞాత దళ నాయకుల కి కొరియర్ గా పని చేశాడాని, మాణిక్యారం లోని తన గృహమే అజ్ఞాత దళాల కి ఆశ్రయం ఇచ్చాడాని, అల్లి రాజమ్మ గారు అడవి అన్నల కడుపు ఆకలి తీర్చిందని, అర్ధ రాత్రి సమయం లో అయినా అన్నం వండి దళాలకి పంపిందని, న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు, మాజీ దళ కమండర్, అమరుడు కా!ఎల్లన్నకి నమ్మకం గా కోరియర్ గా పనిచేసిన ఒక గొప్ప, ఆదర్శ బావాలు, విలువలు కలిగిన కనకన్నా హత్య కి గురికావడం బాధాకరం అని, అతని కుమారుడు నేడు ప్రజల కోసం పని చేస్తున్న క్రమంలో మాణిక్యారం ప్రజలు న్యూడెమోక్రసీ తరుపున వార్డు సభ్యుడి గా గెలిపించారాని తెలిపారు, కా!కనకన్నా ని హత్య చేసిన హంతకులని వెంటనే పట్టుకొవాలని, చట్టం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేసి, కనకన్నా గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతి ని తెలిపారు.ఈ కార్యక్రమం లో అల్లి రమేష్, అల్లి రాంబాబు, నాగేశ్వరావు, యాకన్నా, పొడుగు నరసింహారావు, యాదలపల్లి సత్యం, మోకాళ్ళ క్రిష్ణ, ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ మండల నాయకుడు కిషోర్ పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101